# ప్రభాత సూర్యుడు

తెలుగు దినపత్రిక

RANGAREDDY, EDITION : 01, VOLUME : 51, EDITOR:CHERUKU UPENDAR, DATE : TUESDAY 13 JUNE 2023 PAGES:4, RATE: Rs.5/-

రంగారెడ్డి సంపుటి : 01 సంచిక : 51, ఎడిటర్ : చెరుకు ఉపేందర్ తేదీ :మంగళవారం 13 జూన్ 2023 పేజీలు : 4 వెల : 5/-


## 15న ఖమ్మానికి అమిత్ షా

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు



తెలుగు రాష్ట్రాల్లో దూకుడుతో దూసుకుపోతోంది భారతీయ జనతా పార్టీ (బీజేపీ). రాబోయే ఎన్నికల్లో తెలంగాణ విజయ శంఖారావం పూరించాలనే లక్ష్యంగా ప్లాన్ ఆఫ్ యాక్షన్ మొదలు పెట్టింది ఇందులో భాగంగా తెలుగు రాష్ట్రాల్లో పర్యటిస్తున్నారు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా. మోదీ 9 ఏండ్ల పాలనలో చేసిన అభివృద్ధిని వివరించేందుకు 'మహాజన్ సంపర్క్ యాత్ర'లను ఎన్నికల శంఖారావ సభలుగా మార్చుకొనేందుకు రెడీ మిగతా 3లో...

## టీ కాంగ్రెస్‌లో
# సీట్ల లొల్లి...

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు



తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ?కాంగ్రెస్‌లో టికెట్ల హడావుడి మొదలైంది. ఆశావహులు గ్రౌండ్ వర్క్ మొదలు పెట్టారు. అగ్ర నాయకుల వద్ద అటెండెన్స్ కూడా వేసుకుంటున్నారు. అయితే పార్టీ కోసం పని చేసిన వారికి టికెట్లు ఇవ్వాలన్న చర్చను?సీనియర్ నేతలు తెర మీదికి తీసుకొచ్చారట. గడిచిన 10 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన జిల్లా అధ్యక్షులకు టికెట్లు ఇస్తారా..? లేదా ? అనే ప్రశ్నలు వస్తున్నాయ్. పార్టీ కోసం పని చేయండి? టికెట్లు ఇస్తామని చెప్తున్నా? పూర్తి స్థాయిలో డిసిసిలకు టికెట్లు ఇచ్చే అవకాశాలు కనిపించట్లేదు. చాలా మంది డిసిసిలు టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నారు. డీసీసీలకు టికెట్లు ఇచ్చే అంశంపై?పార్టీలో భిన్నాభిప్రాయాలు వినిపిస్తున్నాయి. డిసిసి అధ్యక్షుడిగా కొనసాగుతూ?గతంలో పోటీ చేసిన వాళ్లు ఒకరిద్దరు మినహా మిగిలిన వారికి టికెట్లు ఇవ్వడం అంత ఈజీ కాదట. 35 మంది డిసిసి అధ్యక్షుల్లో?28 మందికి టికెట్లు మిగతా 2లో...

# ధరణి కావాలా వద్దా

## గద్వాల సభలో కేసీఆర్

మహబూబ్ నగర్ - ప్రభాత సూర్యుడు



గద్వాల జిల్లా అభివృద్ధి కోసం జిల్లాలో ప్రతి గ్రామానికి రూ.10 లక్షలు, ప్రతి మండలానికి రూ.15 లక్షలు, గద్వాల మున్సిపాలిటీకి రూ.50 కోట్లు, మిగతా మూడు మున్సిపాలిటీలకు రూ.25 కోట్లు మంజూరు చేస్తున్నట్లుగా కేసీఆర్ ప్రకటించారు. జోగులాంబ గద్వాల జిల్లా బీఆర్ఎస్ పార్టీని ముఖ్యమంత్రి కేసీఆర్ సోమవారం సాయంత్రం ప్రారంభించారు. మొదట తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. గద్వాల జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన కలెక్టరేట్‌ను ప్రారంభించిన అనంతరం ఉద్యోగులను ఉద్దేశించి కేసీఆర్ ప్రసంగించారు. ఆ తర్వాత ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం కేసీఆర్ మాట్లాడారు."ధరణిని తీసేసి బంగాళాఖాతంలో ఏస్తే ఏమైతది? ఆ ధరణి వల్లే నేను హైదరాబాద్ లో వేసే రైతు బంధు డబ్బులు మీ అకౌంట్ లో పడుతున్నయ్. రైతు చనిపోతే రూ.5 లక్షలు మీకు




వస్తున్నయ్. పది నిమిషాల్లో రిజిస్ట్రేషన్, 5 నిమిషాల్లో పట్టా అయిపోతుంది. మూడేళ్లు నేను కష్టపడి ఇంత మంచి ధరణి తయారు చేస్తే కాంగ్రెస్ పార్టీ వారు బంగాళాఖాతంలో వేసేస్తరట. నేను ఎక్కడ అడిగినా ధరణి ఉండాలనే ప్రజలు చెప్తున్నరు. ధరణి తీసేస్తమన్న కాంగ్రెస్ పార్టీకి మీరే బుద్ధి చెప్పాలి." అని కేసీఆర్ పిలుపు ఇచ్చారు.

**పాదయాత్ర చేశా**

గద్వాల జిల్లా ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్రావతరణ దశాబ్ది శుభాకాంక్షలు తెలిపారు సీఎం కేసీఆర్. తెలంగాణ ఉద్యమం మిగతా 2లో...

## భజరంగ్ బలి అండతో
# గెలుపు మాదే

భోపాల్ - ప్రభాత సూర్యుడు



హిమాచల్,కర్నాటక ఎన్నికల్లో విజయం తరువాత మిషన్ మధ్యప్రదేశ్‌ను ప్రారంభించారు ప్రియాంకా గాంధీ. మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. బీజేపీ హిందుత్వకు కౌంటర్‌గా హిందుత్వ సిద్ధాంతానే ప్రయోగిస్తున్నారు ప్రియాంక. బజరంగ్‌బలి అండతో ఎన్నికల్లో గెలుస్తామంటున్నారు కాంగ్రెస్ నేతలు. జబల్‌పూర్‌లో జరిగిన సభలో పాల్గొన్నారు ప్రియాంక. హనుమంతుడి గదలతో బ్యానర్లు ఏర్పాటు చేసి ప్రియాంకాగాంధీకి ప్రత్యేక రీతిలో స్వాగతం పలికారు కార్యకర్తలు. జబల్‌పూర్‌లో నర్మదానదికి హారతికి హాజరయ్యారు ప్రియాంకాగాంధీ. మతకలహాలు సృష్టించి బీజేపీ ఎన్నికల్లో విజయం సాధిస్తోందని ఆరోపించారు. మతరాజకీయాలకు మధ్యప్రదేశ్ అడ్డాగా మారిందని మిగతా 2 లో...

# కొనుగోలు వ్యూహం ఫలిస్తుందా..?

## టార్గెట్ తెలంగాణ

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు




కర్ణాటకలో ఘోర పరాజయం పాలయిన నెల రోజుల తర్వాత, వచ్చే ఎన్నికలకు సిద్ధం కావడానికి బీజేపీ అగ్ర శ్రేణి తెలుగు రాష్ట్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టింది. ఈ నేపథ్యంలోనే బీజేపీ అగ్రనాయకత్వం వరుస పర్యటనలు చేస్తోంది. బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా శనివారం తిరుపతి పర్యటన ముగిసిన మరుసటి రోజు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆదివారం విశాఖపట్నం రానున్నారు. ఒక రోజు వ్యవధిలోనే ఇద్దరు బీజేపీ అగ్రనేతల పర్యటన చూస్తుంటే.. వచ్చే ఏడాది జరగనున్న ఎన్నికల నేపథ్యంలో రాజకీయ కార్యాచరణను ప్రారంభించే అవకాశం కనిపిస్తోంది. రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షం తెలుగుదేశం పార్టీ (టీడీపీ)తో పొత్తు కోసం సీరియస్‌గా చర్చలు జరపడానికి ముందు బీజేపీ నేతల పర్యటన రాజకీయంగా ఆసక్తికరంగా మారింది. ఎన్నికల్లో విడివిడిగా పోటీ చేసిన ఘోర పరాజయం తర్వాత, నటుడు రాజకీయ నాయకుడు పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీ (జేఎస్పీ) వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ (వైఎస్ఆర్సిపి)ని ఎదుర్కోవడానికి చేతులు కలపడానికి ఆసక్తిగా ఉన్నాయి. నడ్డా, అమిత్ షాల పర్యటనలు ప్రజల్లోకి వెళ్లేందుకు, రాష్ట్రంలో పట్టు సాధించేందుకు బీజేపీ చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగానే కనిపిస్తోంది. ఇటీవల టీడీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడుతో భేటీ అయిన తర్వాత ఆంధ్రప్రదేశ్‌కి రావడం ఇదే తొలిసారి. జూన్ 3న ఢిల్లీలో అమిత్ షా, నడ్డాతో నాయుడు భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు రాష్ట్రాల్లోనూ టీడీపీ-జేఎస్పీ-బీజేపీ పొత్తుపై చర్చించినట్లు సమాచారం. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా విషయంలో 2018లో బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ నుండి టీడీపీ వైదొలిగిన తర్వాత అమిత్ షాతో చంద్రబాబు నాయుడు తొలిసారిగా సమావేశం అయ్యారు. 2019 ఎన్నికల చేదు జ్ఞాపకాలను విడిచిపెట్టి, కలిసి మిగతా 2లో...

## బీజేపీ-బీఆర్ఎస్ మధ్య ఒప్పందం వల్లే
# కవితను ఈడీ అరెస్టు చేయలేదా?

న్యూఢిల్లీ - ప్రభాత సూర్యుడు




ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో కవితపై సీబీఐ కేసు బీజేపీకి పెద్ద తలనొప్పిగా మారింది. లిక్కర్ స్కామ్ లో సౌత్ గ్రూప్ తరపున కల్వకుంట్ల కవితే సూత్రదారని సీబీఐ ఈడీ పదేపదే చెప్పాయి. స్కామ్ లో చేతులుమారిన డబ్బులు. 150 కోట్లే. ఎమౌంట్ తక్కువే అయినా ఇందులో ఇరుక్కున్నారని ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తుల నేపథ్యం కారణంగా కేసు దేశంలోనే సంచలనంగా మారింది. కవిత అరెస్టుపై బీజేపీ చీఫ్ బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలే మిగతా 2లో...

## పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టకపోతే
# ఉద్యమం ఉధృతం
### దేశవ్యాప్తంగా ధర్నాలు ? నిరసనలు

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు




పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టి చట్టసభలలో 50 శాతం రిజర్వేషన్లు పెట్టాలని, కేంద్రం లో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని అలా లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేసి దేశ వ్యాప్తంగా ధర్నాలు ? నిరసనలు చేస్తామని రాజ్యసభ సభ్యులు జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య తెలిపారు. ఆదివారం గద్వాలకు చెందిన బి.సి నాయకులు బి.సి భావంలో కలిసి చర్చలు జరిపారు. కర్నాటక, తెలంగాణ, ఉత్తరప్రదేశ్, బీహార్, హర్యానా, రాజస్థాన్, మహారాష్ట్ర, తమిళనాడు, అస్సాం, ఒరిస్సా తదితర రాష్ట్రాలలో పర్యటించి బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేయాలని కమిటీ నిర్ణయించింది. బీసీలు పార్టీలక తీతంగా బలమైన బీసీ ఉద్యమాన్ని నిర్మించాలని కోరారు. త్వరలోనే దేశవ్యాప్త పర్యటన చేస్తామని అన్నారు. ఈ చర్చలలో మిగతా 2లో...

# పొరపాటా...గ్రహపాటా...

## పార్టీలో సంచలనంగా మారిన బండి వ్యాఖ్యలు

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు



పొరబాటున చెప్పారా లేకపోతే మనసు లోని విషయం పొరబాటున బయటకు వచ్చేసిందా ? ఇపుడీ విషయమే కమలనాదుల కు అర్ధంకావటంలేదు. ఇంతకీ విషయం ఏమిటంటే వేములవాడ నియోజకవర్గంలో బీజేపీ మీటింగు లో పార్టీ చీఫ్ బండి సంజయ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా బండి మాట్లాడుతు రాబోయే ఎన్నికల్లో పోటీ చేయటానికి పార్టీ తరపున అన్నీ నియోజక వరగాల్లో అభ్యర్ధులు కూడా లేరన్నారు. బీఆర్ఎస్ కాంగ్రెస్ అభ్యర్ధుల ను ఢీకొనేంత స్ధాయిలో బీజేపీ కి అన్నీ నియోజకవర్గాల్లో ధీటైన అభ్యర్ధులు లేరని బండి చెప్పిన విషయం ఇపుడు పార్టీలో సంచలనంగా మారింది. నిజానికి బండి చెప్పినదాంట్లో తప్పేమీ లేదు. బీజేపీ కి అన్నీ నియోజకవర్గాల్లో గట్టి అభ్యర్ధులు లేరన్న విషయం అందరికీ తెలిసిందే. 119 నియోజకవర్గాల్లో అభ్యర్ధులు కూడా లేని పార్టీ అధికారం లోకి వచ్చేస్తుందని చెప్పుకోవటమే విచిత్రంగా ఉంది.ఎన్నికలు ఎప్పుడు నిర్వహించినా అధికారంలోకి వచ్చేది మాత్రం బీజేపీ నే అని బండి ఇప్పటికి కొన్ని వందల సార్లు చెప్పుంటారు. బండి అబద్ధాలు చెబుతున్నారని అందరికీ తెలుసు. పార్టీలో ఊపు తేవటం కోసం నేతలు ఏవేవో మాటలు చెబుతుంటారు. బండి చెప్పేమాటలు కూడా ఇలాంటివే. అయితే ఇంతకాలం చెబుతున్న మాటల కు బండి నోటి వెంట పూర్తిభిన్నమైన మాటలు రావటంతో అందరు ఆశ్చర్యపోయారు. వాస్తవంగా చూస్తే బీజేపీ కి మహా అయితే ఓ 40 నియోజకవర్గాల్లో గట్టి నేతలుంటే ఉంటారంతే. మిగిలిన 79 నియోజకవర్గాల్లో ప్రత్యర్ధులను గట్టిగా తట్టుకునేంత మిగతా 2లో...

## తన కొడుకు చావుకు
# అప్సర, ఆమె తల్లి కారణం

### కార్తీక్ రాజా తల్లి ధనలక్ష్మి ఒక ఆడియోను విడుదల



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

అప్సర కేసులో కొత్త కోణాలు బయటపడుతున్నాయి. అప్సరకు ఇప్పటికే పెళ్లయినట్లు సోషల్ మీడియాలో పెళ్లి ఫోటోలు వైరల్ అయిన విషయం తెలిసిందే. అప్సరను చూసి చెన్నైకి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కార్తీక్ రాజా ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. అప్సర హత్య తర్వాత కార్తీక్ రాజా తల్లి ధనలక్ష్మి ఒక ఆడియోను విడుదల చేశారు. తన కుమారుని మానసికంగా వేధింపులకు గురి చేయడంతోనే కార్తీక్ రాజా ఆత్మహత్య చేసుకున్నాడని వెల్లడించారు. పెళ్లి మిగతా 2లో...

## టీ కాంగ్రెస్‌లో
# సీట్ల లొల్లి..

(మొదటిపేజీ తరువాయి)

వచ్చే అవకాశం లేదని పార్టీ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతుంది.జిల్లా అధ్యక్షులు నలుగురైదుగురు చాలా సీరియస్‌గా టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. నాయిని రాజేందర్.. వరంగల్ వెస్ట్ నియోజకవర్గం కోసం చాలా రోజులుగా పనిచేస్తున్నారు. 2018 ఎన్నికల్లోనే టికెట్ కోసం ప్రయత్నించారు. పొత్తులో భాగంగా నాయనికి టికెట్ రాలేదు. దీంతో ఈసారైనా టికెట్ వస్తుందని ఆశతో వర్కౌట్ చేసుకుంటున్నారు. మరో డిసిసి అధ్యక్షురాలు సురేఖ.. మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్ సాగర్ రావు భార్య?మంచిర్యాల నియోజకవర్గం సీటును ఆశిస్తున్నారు. మేడ్చల్ డీసీసీ నందికంటి శ్రీధర్, వికారాబాద్ అధ్యక్షుడు పరిగి రామ్మోహన్ రెడ్డి ఎన్నికల్లో పోటీ చేసేందుకు తహతహలాడుతున్నారట. మాజీ ఎమ్మెల్యే కోటాలో ఆయనకు టికెట్‌కు ఇబ్బంది లేదటసికింద్రాబాద్ డీసీసీ అనిల్?ముషీరాబాద్‌లో 2018 ఎన్నికల్లో పోటీ చేశారు. వచ్చే ఎన్నికల్లో అక్కడి నుంచి..అంజన్‌కుమార్ యాదవ్ చేస్తారనే ప్రచారం నడుస్తోంది. ఖైరతాబాద్ డీసీసీ రోహిన్ రెడ్డి కూడా టికెట్‌ను ఆశిస్తున్నారు. 2018లో టికెట్ ఆఖరి నిమిషంలో చేజారింది. ఈ సారి టికెట్ తనదేనని ప్రచారం చేసుకుంటున్నారు. రేవంత్‌రెడ్డికి సన్నిహితుడనే పేరుంది. సిద్దిపేట డీసీసీ నర్సారెడ్డి కూడా గజ్వేల్ సీటు తనదేనంట ఎన్నారు. డీసీసీ అయినప్పటి నుంచి నియోజకవర్గంలో కనపడటం లేదని ప్రత్యర్థులు పార్టీకి ఫిర్యాదులు చేస్తున్నారు. మెదక్ డీసీసీ తిరుపతి రెడ్డి ఇటీవలే పీసీసీని కలిశారు. భద్రాచలం డీసీసీ, ఎమ్మెల్యే పొడెం వీరయ్య సిట్టింగ్ కాబట్టి డోకా లేదు. భువనగిరి అధ్యక్షుడు అనిల్‌కు పార్టీ హామీ ఇచ్చినట్టు ప్రచారం నడుస్తోంది. తెలంగాణ కాంగ్రెస్‌లో డిసిసి అధ్యక్షులకు టికెట్లు వస్తాయా ? అధ్యక్షులకు టికెట్లు ఇవ్వాలనుకుంటే?దేన్ని పరిగణలోకి తీసుకుంటారన్న చర్చ జోరుగా సాగుతోంది. కొత్తగా పోటీ చేయాలనుకునే వారికి మాత్రం టికెట్ అంత ఈజీ కాదని గాంధీభవన్ వర్గాలు చెబుతున్నాయి..

# ధరణి కావాలా వద్దా

(మొదటిపేజీ తరువాయి)

నాటి పరిస్థితులు గుర్తు చేసుకుంటే ఒకనాడు చాలా కష్టాల్లో మునిగిపోయి పాలమూరు జిల్లా గంజి కేంద్రాలకు నిలయంగా ఉండేదన్నారు. మనకున్న ఆర్డీఎస్ కాల్వను మనకు కాకుండా జేసి గద్దల్లా తన్నుకుపోతే ఉద్యమంలో మొట్టమొదటి పాదయాత్ర చేపట్టింది నేనే. జోగులాంబ తల్లికి దండం పెట్టి గద్వాల వరకు పాదయాత్ర చేపట్టాను అని కేసీఆర్ తెలిపారు. గద్వాల జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ ఆఫీసు, కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం అయిజ రోడ్డులో ఏర్పటు చేసిన బీఆర్ఎస్ బహిరంగ సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారుతెలంగాణ ఉద్యమ సమయంలో అనేక చోట్ల అలంపూర్, గద్వాల్, నడిగడ్డలో పర్యటించాను అని కేసీఆర్ గుర్తు చేశారు. నాడు హృదయవిదరాక దృశ్యాలు కనబడ్డాయి. కన్నీళ్లు పెట్టుకున్నాం. ఇక్కడ సభ పెడితే ప్రళయ గర్జనలాగా వచ్చారు. తెలంగాణ సాధించుకున్న తర్వాత పరిపాలన సంస్కరణలు చేసుకున్నాం. సంస్కరణల్లో భాగంగా గద్వాల జిల్లా ఏర్పడింది. రాజభవనాలను తలపించే కలెక్టరేట్, పోలీసు భవనాలు ప్రారంభించుకున్నాం. జిల్లా ప్రజలు బాగుండాలని జోగులాంబ గద్వాల జిల్లా అని ఈ జిల్లాకు పేరు పెట్టుకున్నామని కేసీఆర్ తెలిపారు.నెట్టెంపాడు, బీమా ద్వారా సాగునీరు అందుతుందని కేసీఆర్ తెలిపారు. గట్టు పునాదిరాయి వేసుకున్నాం. ఆ పనులు కూడా త్వరలోనే పూర్తవుతాయన్నారు. ప్రజల సంక్షేమానికి పుట్టిన నుంచి చనిపోయే వరకు ప్రతి ఒక్కరికి సహాయం అందేలా ఆదుకుంటున్నాం. గురుకుల పాఠశాలల్లో గిరిజన, దళిత, బీసీ బిడ్డలు బ్రహ్మాండంగా చదువుకుంటున్నారు. అన్నింటిని కూడా జూనియర్ కాలేజీలుగా మార్చుకున్నాం. పిల్లలు మంచిగా చదవుకుంటున్నారు అని కేసీఆర్ తెలిపారు.ఈ ఉమ్మడి పాలమూరు జిల్లా నుంచి మంత్రులుగా ఉన్న ఇద్దరికి ఇద్దరు కూడా తెలంగాణ ఉద్యమకారులే అని కేసీఆర్ తెలిపారు. నిరంజన్ రెడ్డి ఫీల్డ్ మీద, శ్రీనివాస్ గౌడ్ టీజీవో అధ్యక్షుడిగా ఉంటూ ఉద్యోగాన్ని లెక్క చేయకుండా ఉద్యమం చేశారు. లక్ష్మా రెడ్డి కూడా ఉద్యమంలో పని చేశారు. పాత పాలమూరు జిల్లా ఐదు జిల్లాలుగా మారింది. ఐదు మెడికల్ కాలేజీలు వచ్చాయి. కల్వకుర్తి ఎత్తిపోతల, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, బీమా అన్నింటిని పూర్తి చేసుకుని 15 నుంచి 24 లక్షల ఎకరాలకు నీరు ఇచ్చుకుంటున్నాం. ఉచిత కరెంట్ ఇస్తున్నాం, రైతు బంధు ఇస్తున్నాం అని కేసీఆర్ వివరించారు.కేసీఆర్ కన్నా దొడ్డుగా, ఎత్తుగా ఉన్నోళ్లు ఈ జిల్లా నుంచి మంత్రులు అయ్యారని కేసీఆర్ తెలిపారు. వారి కాలంలో ఏం జరిగిందంటే ఏం లేదు. గద్వాలలో ఉన్నవారు ప్రాజెక్టులు పూర్తి చేయించలేదు. భయంకరమైన బాధ.. 14 రోజులకు ఒకనాడు మహబూబ్‌నగర్‌లో నీళ్లు దొరికేవి. ఇవాళ మిషన్ భగీరథ ద్వారా నీళ్లు అందిస్తున్నాం. దేశంలో ఎక్కడా ఇలాంటి పథకం లేదు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, అమ్మ ఒడి వంటి కార్యక్రమాలు చేసుకున్నాం. గతంలో బతుకు లేక మనం వలసపోయాం. ఇవాళ కర్నూల్, రాయిచూర్ నుంచి మన వద్దకు వలస వస్తున్నారు. పాలమూరు జిల్లాలో అభివృద్ధి వేగంగా జరుగుతోంది. తెలంగాణ ఏర్పడితే కరెంట్ రాదు అని మాట్లాడారు. తుంగభద్ర బ్రిడ్జి దాటితే 24 గంటల కరెంట్ లేదు. ఆ విధంగా చాలా బ్రహ్మాండమైన పనులు చేసుకున్నాం అని కేసీఆర్ తెలిపారు.

## బీజేపీ-బీఆర్ఎస్ మధ్య ఒప్పందం వల్లే
# కవితను ఈడీ అరెస్టు చేయలేదా?

(మొదటిపేజీ తరువాయి)

కమలానికి ఎంత తలనొప్పిగా మారిందో అర్థమైపోతోంది.ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కల్వకుంట్ల కవిత మనీష్ శిసోడియా సత్యేంద్రజైన్ ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డితో పాటు ఆయన కొడుకు ఒక అరబిందో ఫార్మా కంపెనీ డైరెక్టర్ శరత్ చంద్రారెడ్డి కవిత భర్త అనీల్ తదితరులపై అనేక ఆరోపణలు వినబడుతున్నాయి. ఇంతమంది ప్రముఖులు ఇరుక్కున్నారు కాబట్టే కేసు సంచలనంగా మారింది. మిగిలిన వాళ్ళను పక్కన పెట్టినా కవిత వ్యవహారం మాత్రం తెలంగాణాలో హాట్ టాపిక్ అయిపోయింది. కవిత అరెస్టవుతుందని అందరు అనుకున్నారు. ఇదే విషయాన్ని కేసీయార్ కూడా ప్రకటించారు.అయితే ఈడీ ఇంతవరకు కవితను అరెస్టు చేయలేదు. దాంతో బీజేపీ బీఆర్ఎస్ కుమ్మక్కయినట్లు కాంగ్రెస్ నేతలు పదేపదే ఆరోపిస్తున్నారు. ఇదే విషయమై బండి మాట్లాడుతు స్కామ్ ను సీబీఐ ఈడీ దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. దర్యాప్తు జరుగుతోంది కాబట్టి కవితను ఇంకా అరెస్టు చేయలేదేమో అన్నారు. కవితను అరెస్టు చేయనంత మాత్రాన బీజేపీ బీఆర్ఎస్ కుమ్మకైనట్లు ఆరోపిస్తే ఎలాగంటు మొత్తుకున్నారు.తప్పుచేసిన వాళ్ళెంతటి వాళ్ళయినా జైలుకు వెళ్ళక తప్పదని చెప్పారు. అయితే బండి చెప్పిందే నిజమైతే మరి దర్యాప్తు చేస్తున్నపుడే కదా స్కామ్‌లో పాత్రదారులంటు చాలామందిని అరెస్టుచేసింది. మరి దర్యాప్తు జరుగుతుండగానే వీళ్ళని ఈడీ ఎలా అరెస్టుచేసినట్లు ? విచారణ చేసిన వాళ్ళల్లో కేజ్రీవాల్ కవిత అనీల్‌ను మాత్రమే ఈడీ అరెస్టు చేయలేదు. మిగిలిన వాళ్ళందరినీ అరెస్టుచేసిన విషయం తెలిసిందే. ఇంతమందిని అరెస్టుచేసిన ఈడీ కవితను అరెస్టు చేయకపోవటంతోనే బీజేపీ-బీఆర్ఎస్ మధ్య ఒప్పందం జరిగినట్లు ఆరోపణలు వినబడుతున్నాయి. రాబోయే ఎన్నికల్లో ఇదే రెండుపార్టీలకు మధ్య పెద్ద సమస్యగా మారేట్లుందని అనుకుంటున్నారు.

## భజరంగ్ బలి అండతో
# గెలుపు మాదే

(మొదటిపేజీ తరువాయి)

మండిపడ్డారు.ఈ ఏడాది చివర్లో మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. పలు హిందూ సంఘాలు కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించాయి. మాజీ సీఎం కమల్‌నాథ్ సమక్షంలో భారీ సంఖ్యలో బజరంగ్ సేన కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు.అయితే ప్రియాంక మధ్యప్రదేశ్ పర్యటనపై మండిపడుతున్నారు బీజేపీ నేతలు . ఎన్నికలు ఉన్నప్పుడే ప్రియాంకకు పూజలు గుర్తుకు వస్తాయన్నారు. హిమాచల్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఇప్పటికి నెరవేర్చలేదన్నారు. ఇదిలావుంటే, కాంగ్రెస్‌లో ప్రియాంక గాంధీ స్థాయి మరింత పెరగనుంది. ప్రియాంక గాంధీ ఇకపై యూపీకి మాత్రమే ఇన్‌ఛార్జ్‌గా కాకుండా ఆమెను కేంద్ర బృందంలోకి తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటివరకు అందుతున్న సమాచారం ప్రకారం.. ప్రియాంక గాంధీని వర్కింగ్ ప్రెసిడెంట్ లేదా జాతీయ ఉపాధ్యక్షులుగా చేయవచ్చని తెలుస్తోంది. యూపీ బాధ్యతలు చేపట్టేందుకు కొత్త నేత కోసం కాంగ్రెస్ వెతుకుతోంది.ఈ ఏడాది జరగనున్న మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు ప్రియాంక గాంధీ ధీమాగా ఉన్న తరుణంలో ఈ వార్త చక్కర్లు కొడుతోంది. ప్రియాంక గాంధీ సోమవారం ఎంపీ పర్యటనలో ఉన్నారు. జబల్‌పూర్‌లోని నర్మదా తీరంలో పూజలు చేశారు. దీంతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రచారం కూడా మొదలైంది. ఎంపీలో జరిగే ర్యాలీలో ప్రియాంక ప్రసంగించనున్నారు.

## సివిల్స్ ప్రిలిమ్స్ ఫలితాలు విడుదల

న్యూఢిల్లీ – ప్రభాత సూర్యుడు

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(జఖూఅ) ఈ ఏడాది నిర్వహించిన సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్ 2023 పరీక్ష ఫలితాలు ఇవాళ విడుదల అయ్యాయి. ఈ ఫలితాలతో పాటు ఇండియన్ ఫారిన్ సర్వీసెస్ ఫలితాలను కూడా అధికారులు విడుదల చేశారు. అభ్యర్థులు తమ ఫలితాలను వెబ్సైట్‌లో చూసుకోవచ్చు

# కనుగోలు వ్యూహం ఫలిస్తుందా..?

(మొదటిపేజీ తరువాయి)

పనిచేసేందుకు రెండు పార్టీలు ఆసక్తిగా ఉన్నాయని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. 2014 ఎన్నికల్లో బీజేపీ, టీడీపీ పొత్తు పెట్టుకున్న పవన్ కళ్యాణ్ ఎన్నికల్లో పోటీ చేయనప్పటికీ కూటమి కోసం ప్రచారం చేసి నరేంద్ర మోదీ, చంద్రబాబు నాయుడుతో కలిసి బహిరంగ సభల్లో ప్రసంగించారు. ంశ్రీబనీ ఖీవజీట – ఆనం... ముహూర్తం.. ఖాయం ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కల్పిస్తామని ఇచ్చిన హామీపై వెనక్కి తగ్గినందుకు గాను జెఎస్‌పి టీడీపీ, బిజెపిలతో బంధాన్ని తెంచుకుంది. ఆసక్తికరమైన విషయమేమిటంటే, బిజెపి నేతృత్వంలోని ఎన్‌డీఏ నుండి వైదొలగడానికి టీడీపీ అదే అంశాన్ని ఉపయోగించుకుంది. దీంతో రాష్ట్రంలో టీడీపీతో కలిసి అధికారాన్ని పంచుకుంటున్న బీజేపీ కూడా కూటమి నుంచి వైదొలగాల్సి వచ్చింది. 2014 ఎన్నికల్లో 175 స్థానాలున్న ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో బీజేపీ నాలుగు స్థానాలను కైవసం చేసుకుంది. 25 లోక్‌సభ స్థానాలకు గానూ రెండు స్థానాల్లో విజయం సాధించింది. అయితే, 2019 ఎన్నికలలో, వైఎస్ఆర్ కాంగ్రెస్ చేతిలో టిడిపి అధికారాన్ని కోల్పోయింది. బిజెపి ఒక్కస్థానాన్ని కూడా గెల్చుకోలేకపోయింది. ఒక జెఎస్పి కేవలం ఒక అసెంబ్లీని మాత్రమే గెలుచుకోగలిగింది. ంశ్రీబనీ ఖీవజీట – పవన్‌కు చెక్‌మేట్‌గా ముద్రగడ.. జగన్ నయా ప్లాన్! ఎన్నికలకు ఏడాది కంటే తక్కువ సమయం ఉన్నందున, వైఎస్ఆర్‌సీపీ వ్యతిరేక ఓట్ల చీలికను నివారించడానికి పొత్తును ఖరారు చేయాలని పవన్ కళ్యాణ్ బీజేపీపై ఒత్తిడి చేయడం ప్రారంభించారు. శనివారం నాడు తిరుపతి బహిరంగ సభలో నడ్డా చేసిన ప్రసంగం వైఎస్సార్‌సీపీని ఎదుర్కోవడానికి బీజేపీ సన్నద్ధమవుతున్నట్లు సూచిస్తోంది. జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం రాష్ట్రంలో విస్తృతంగా అవినీతి, అక్రమాలకు పాల్పడుతోందని ఆయన మండిపడ్డారు. “నేను ఇప్పటివరకు చూడని అవినీతి ప్రభుత్వాల్లో వైఎస్సార్‌సీపీ ఒకటి అని చెప్పడానికి చింతిస్తున్నాను. స్కామ్‌లకు అంతం లేదు. మైనింగ్ స్కాం, ఇసుక కుంభకోణం, మద్యం కుంభకోణం, భూ కుంభకోణం, విద్యా కుంభకోణం.. ఇలా ఏ కుంభకోణం చేయలేదు?” అంటూ ఫైర్ అయ్యారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ‘ఆల్కహాల్ ఎకానమీ’గా మార్చిందని వైఎస్ఆర్‌సీపీపై కూడా నడ్డా మండిపడ్డారు. “చట్టం లేదు, చట్టాన్ని అమలు చేసే ఏజెన్సీ లేదు” అని ఆయన వ్యాఖ్యానించారు. 2015లో ప్రధాని నరేంద్ర మోదీ శంకుస్థాపన చేసిన అమరావతిలో రాష్ట్ర రాజధానిని నిర్మించకపోవడంపై బీజేపీ అధినేత జగన్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. మరోవైపు 2023 నవంబర్–డిసెంబర్‌లో తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. కర్ణాటకలో పరాజయం తర్వాత తెలంగాణలో భారతీయ జనతా పార్టీ ఆశలు ఆవిర య్యాయి. అయితే జూన్ 15 న అమిత్ షా పర్యటన పార్టీ కార్యకర్తలలో కొత్త ఉత్సాహాన్ని నింపుతుందని భావిస్తున్నారు. ఖమ్మంలో జరిగే బహిరంగ సభలో ఆయన ప్రసంగించనున్నారు. గత 3–4 సంవత్సరాలుగా తెలంగాణపై దృష్టి సారించిన బిజెపి కర్ణాటక తర్వాత దక్షిణాదికి తెలంగాణ తన రెండవ గేట్‌వే అని నిరూపించుకుంటుందనే నమ్మకంతో ఉంది. అయితే, కర్ణాటకలో అధికారాన్ని నిలబెట్టుకోవడంలో ఆ పార్టీ విఫలమవడం ఆ పార్టీ నైతిక స్థైర్యాన్ని దెబ్బతీసింది. బీజేపీ మిషన్ 2023తో దూకుడుగా పని చేస్తోంది. అయితే కర్ణాటకలో ఓటమి తర్వాత దాని విశ్వాసం దెబ్బతింది. పార్టీలోని అంతర్గత కుమ్ములాటలు పార్టీ సమస్యలను మరింత పెంచాయి. ఇటీవలి కాలంలో పార్టీలో చేరిన ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌తోపాటు మరికొందరు బీజేపీ నేతలు రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్‌పై అసంతృప్తితో ఉన్నారని, కొత్త నాయకుడిని నియమించాలని కేంద్ర నాయకత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్టు సమాచారం. తెలంగాణ రాష్ట్రంలో కాషాయ పార్టీ నిజమైన బలం గురించి బీజేపీకి చెందిన ఒక సీనియర్ నాయకుడు ఇటీవల చేసిన ప్రకటన కూడా శ్రేణుల ఆత్మ స్థైర్యాన్ని దెబ్బతీసింది. రాష్ట్రంలో బీజేపీ మూడో స్థానంలో వెనుకబడి ఉందని ఆ నేత అంగీకరించినట్లు సమాచారం. బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయంగా తామే ఏకైక ప్రత్యామ్నాయమని బీజేపీ చెప్పుకునే ప్రయత్నం చేస్తోంది. తెలంగాణలో పార్టీ అధికారంలోకి వస్తుందని నరేంద్ర మోదీ, అమిత్ షా సహా దాని అగ్రనేతలు చాలా సందర్భాలలో విశ్వాసం వ్యక్తం చేశారు. తెలంగాణలో 2018 అసెంబ్లీ ఎన్నికల్లో 119 మంది సభ్యులున్న సభలో బీజేపీ కేవలం ఒక్క సీటు మాత్రమే సాధించింది. అయితే, 2019 లోక్‌సభ ఎన్నికలలో, కాషాయ పార్టీ నాలుగు లోక్‌సభ స్థానాలను గెలుచుకోవడంలో అత్యుత్తమ ప్రదర్శనతో ముందుకు వచ్చింది. అప్పటి నుంచి పార్టీ శ్రేణులు ఊపందుకున్నాయి. ఉపఎన్నికల్లో రెండు అసెంబ్లీ స్థానాలను గెలుచుకోవడం ద్వారా, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (ఉఊఓఅ) ఎన్నికలలో అద్భుతమైన ప్రదర్శనతో అది తన స్థానాన్ని బలపరుచుకుంది. తెలంగాణలో ప్రచారం కోసం దేశవ్యాప్తంగా ఉన్న అగ్రనేతలను రంగంలోకి దించాలని బీజేపీ చూస్తోంది. ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ రాష్ట్రంలో బీజేపీ నేతల సందడి కనిపిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌తో పోల్చితే తెలంగాణ బీజేపీకి కలసి వస్తుంది. మతపరమైన మార్గాల్లో ఓట్ల పోలరైజేషన్ కోసం పార్టీ అనేక వివాదాస్పద అంశాలను లేవనెత్తుతోంది. హైదరాబాద్ పాతబస్తీలో ఏఐఎంఐఎం రాజకీయ ఆధిపత్యం, కేసీఆర్ ప్రభుత్వంతో ఒవైసీల దోస్తీ, ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు, ఉర్దూకు ద్వితీయ అధికార భాష హోదా, హైదరాబాద్ విమోచన దినోత్సవం వంటి అంశాలను ముందుకు తెస్తోంది.

# పొరపాటా...గ్రహపాటా..

(మొదటిపేజీ తరువాయి)

స్థాయి నేతలు బీజేపీ కి లేరు. అందుకనే ఇతర పార్టీల్లోని గట్టి నేతల కోసం పదేపదే గాలమేస్తున్నది.ఇపుడు పార్టీల్లో గట్టి నేతలు అనుకున్న వాళ్ళల్లో కూడా చాలామంది వలసనేతలే. కాంగ్రెస్ బీఆర్ఎస్ లో నుండి వచ్చిన నేతల్లో ఎప్పుడు ఎవరు మళ్ళీ తమ పార్టీల్లోకి తిరిగి వెళి పోతారో కూడా తెలీటం లేదు. కర్నాటక ఎన్నికల్లో ఘనవిజయంతో కాంగ్రెస్ నేతల్లో ఒక్క సారిగా ఊపు పెరిగిపోయింది.అందుకనే రాబోయే ఎన్నికల్లో అధికారంలోకి వచ్చే విషయం లో బీజేపీ ఇపుడు చప్పుడుచేయటంలేదు. సరిగ్గా ఈ సమయం లోనే వేములవాడ సమావేశంలో మాట్లాడుతు పార్టీ తరపున పోటీ చేయటానికి గట్టి అభ్యర్ధులు లేరని చెప్పటం సంచలనంగా మారింది. మరి దీని ప్రభావం ఎలాగుంటుందో చూడాల్సిందే.

### మంత్రిగా బండికి ప్రమోషన్..?

హైదరాబాద్, జూన్ 12, (న్యూస్ పల్స్)తెలంగాణలో బీజేపీ నేతల మధ్య గొడవలను సమసిపోయేలా చేసేందుకు ఆ పార్టీ జాతీయ నాయకత్వం కసరత్తు చేస్తోంది. వచ్చే ఎన్నికల్లో తెలంగాణ అధికారమే లక్ష్యమంటున్న బీజేపీ హైకమాండ్..రాష్ట్ర పార్టీ నేతలంతా కలసికట్టుగా పనిచేసేలా చూడడంపై దృష్టి కేంద్రీకరించింది. కీలక నేతలకు కీలక బాధ్యతలు అప్పగిస్తే పార్టీ కార్యక్రమాల్లో స్పీడ్ పెరుగుతుందని, తద్వారా ఎన్నికల్లో దూసుకుపోవచ్చని భావిస్తోంది. ఈ క్రమంలో బీజేపీ తెలంగాణ రాష్ట్ర పార్టీలో చేయాల్సిన మార్పులు, చేర్పులపై సీరియస్‌గా కసరత్తు చేస్తోంది హైకమాండ్. బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు బండి సంజయ్‌పై కొంతకాలంగా కొంతమంది నేతలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. పార్టీలో ఎప్పట్నుంచో ఉన్న నేతలకు, కొత్తగా చేరిన నేతలకు మధ్య గ్యాప్ పెరిగడంతో ఈ అంతరాన్ని తగ్గించేందుకు అధిష్టానం కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగానే బండి సంజయ్‌కు కేంద్ర మంత్రి పదవి ఇచ్చే అవకాశం ఉందని టాక్ వినిపిస్తోంది.బండి సంజయ్‌ను బీజేపీ తెలంగాణ అధ్యక్ష పదవి నుంచి తప్పిస్తే ఆ స్థానంలోకి ఎవరు వస్తారు..అంటే?ప్రధానంగా వినిపిస్తున్న పేరు డీకే అరుణ. ఒక వేళ బండి సంజయ్‌ను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగానే కొనసాగిస్తే? డీకే అరుణకు ఎన్నికల మేనేజ్‌మెంట్ కమిటీ ఛైర్మన్ పదవి ఇవ్వనున్నట్లు పార్టీ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. మరో వైపు ఈటల రాజేందర్‌కు కూడా కీలక బాధ్యతలు కట్టబెట్టనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం చేరికల కమిటీ ఛైర్మన్‌గా ఉన్న ఈటల రాజేందర్‌కు బీజేపీ రాష్ట్ర ప్రచార కమిటీ బాధ్యతలు అప్పగించనున్నట్లు టాక్ వినిపిస్తోంది. అటు బీజేపీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్‌గా సునీల్ బన్సల్ ఒక్కరే ఉంటారనే టాక్ కూడా వినిపిస్తోంది. కీలకమైన ఈ మార్పుచేర్పులన్నీ నాలుగైదు రోజుల్లోనే జరగనున్నట్లు కమలనాథుల నోట ప్రచారం జరుగుతోంది. ఈ నెల 15న ఖమ్మంలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పర్యటించనున్నారు. ఖమ్మంలో అమిత్ షా భారీ బహిరంగసభకు ముందుగానే ఈ మార్పులు చేస్తారని తెలుస్తోంది.తెలంగాణతో పాటు 5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు, వచ్చే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని మార్పుచేర్పులపై బీజేపీ జాతీయ నాయకత్వం కసరత్తు చేస్తోంది. ఆయా రాష్ట్రాల్లోని బీజేపీ నాయకత్వాల్లోనే కాదు, కేంద్ర కేబినెట్‌లోనూ మార్పుచేర్పులుంటాయని జోరుగా ప్రచారం జరుగుతోంది. ఏదేమైనా అటు కేంద్ర కేబినెట్‌లో కానీ, ఇటు తెలంగాణ బీజేపీ నాయకత్వంలో కానీ సామాజిక వర్గాల సమీకరణలను పరిగణలోకి తీసుకుని మార్పులు జరగనున్నాయి.

## పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టకపోతే
# ఉద్యమం ఉధృతం

(మొదటిపేజీ తరువాయి)

జోగులాంబ గద్వాల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు తట్టే మహేశ్, తుమ్మకుంట కె.కె, పెదొడ్డి రాజు, మహానంది తదితరులుపాల్గొన్నారు.కర్నాటక, తెలంగాణ, ఉత్తరప్రదేశ్, బీహార్, హర్యానా, రాజస్థాన్, మహారాష్ట్ర, తమిళనాడు, అస్సాం, ఒరిసా తదితర రాష్ట్రాలలో పర్యటించి బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేయాలని కమిటీ నిర్ణయించారు. బీసీలు పార్టీలకతీతంగా బలమైన బీసీ ఉధ్యమాన్ని నిర్మించాలని కోరారు. త్వరలోనే దేశవ్యాప్త పర్యటన చేస్తామని అన్నారు. ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ ఈ దేశంలో గత 75 సంవత్సరాల గా పాలించిన కేంద్ర ప్రభుత్వాలు బీసీలకు ఏ రంగంలో కూడా జనాభా ప్రకారం వాట్ ఇవ్వలేదు. ఉద్యోగ రాజకీయ ఆర్థిక సామాజిక రంగాలలో కనీస ప్రాతినిధ్యం లభించలేదు ఇది ప్రజాస్వామ్య దేశం ప్రజాస్వామ్యంలో అన్ని సామాజిక కులాలకు వారి వారి జనాభా ప్రకారం అన్ని రంగాలలో వాటా ఇవ్వాలి కానీ 70 సంవత్సరాలు గడిచిన వాటా ఇవ్వడం లేదు. బి.సి లంటే ఉత్పత్తి కులాలు. దేశ సంపద సృష్టిస్తున్నారు. కాని సంపద అనుభవించే హక్కు లేదు. అవకాశం లేదు. పన్నులు కట్టే దేశ బడ్జెట్ ఇస్తున్నారు. కాని బడ్జెట్ లో కనీస వాటా లేదు. ఓట్లు వేసి అధికారం ఇస్తున్నారు. కాని అధికారులు బి.సి లకు వాటా ఇవ్వడం లేదు. ఈ దేశం లో బి.సిలకు ఇలా అన్యాయం జరుగుతుందన్నారు.

## సంపాదకీయం

# గ్రామాలకు టెక్నాలజీ చేరితేనే....

రేపటితరం టెలీ కమ్యూనికేషన్ టెక్నాలజీగా చెబుతున్న 6జీపై భారత్ నివేదక విడుదల చేసింది. ఇటీవలే దేశంలో ప్రవేశపెట్టిన 5జీ టెక్నాలజీతో పోల్చినా ఎన్నో రెట్లు మెరుగైందీ 6జీ. కానీ కానీ ఈరోజుకూ దేశంలో సుమారు 35,000 గ్రామాల్లో కనీసం 2జీ ఇంటర్నెట్ కనెక్షన్ కూడా లేకపోవడం గమనార్హం. ఇలాంటి పరిస్థితుల్లో ఈ దార్శనిక పత్రం పెద్ద ఆశయాలతో కూడి ఉన్నదని చెప్పక తప్పడం లేదు. 6జీ డాక్యుమెంట్ కేవలం కాగితాలకే పరిమితం కాకుండా చూసుకోవాలి.ఇది వాస్తవ రూపం దాలిస్తే సమాచారం ఏకంగా సెకనుకు ఒక టెరాబిట్ వేగంతో ప్రయా ణిస్తుంది. 5జీతో పోల్చితే వందరెట్లు ఎక్కువ వేగం! దార్శనిక పత్రం లక్ష్యం చౌకైన, సర్వవ్యాప్తమైన, సుస్థిర టెక్నాలజీల అభివృద్ధి. 6జీ టెక్నాలజీతో అనేక రంగాల్లో విప్లవాత్మక మార్పులు నమోదయ్యే అవకాశం ఉంది. అందుకే భారత్ ఈ విషయమై కేవలం దార్శనిక పత్రాన్ని జారీ చేయడం తోనే సరిపెట్టకూడదు. పరిశోధనలకు తగినన్ని నిధులు కేటాయించడంతో పాటు 6జీ టెక్నాలజీ విషయంలో అంతర్జాతీయ ప్రొటోకాల్, ప్రమాణాల నిర్ధారణ విషయంలోనూ చురుకుగా పాలు పంచుకోవాలి. ఈ పనులు చేయకపోతే 6జీ కేవలం భారత్‌కున్న ఆశల్లో ఒకటిగా మిగులుతుంది. 6జీ టెక్నాలజీ పూర్తిస్థాయిలో సాకరమైతే కలిగే ప్రయోజనాలు అనూహ్యం. విద్య, ఆరోగ్యం, రవాణాలతోపాటు మానవ జీవితంలోని ప్రతి పార్శ్వా?వన్నీ ఇది స్పృశిస్తుందనడంలో ఎలాంటి సందేహమూ లేదు. రక్షణ రంగ నిపుణుల అంచనాల ప్రకారం, 6జీ టెక్నా లజీని అంతరిక్ష, అణుశక్తి రంగాల మాదిరిగానే ఓ వ్యూహాత్మక రంగంగా పరిగణించి పెట్టుబడులు పెట్టాలి! ఇదే విషయాన్ని మూడేళ్ల క్రితం లెఫ్టినెంట్ జనరల్ ఎస్.ఎస్.మెహతా 'ద ట్రిబ్యూన్ 'లో రాసిన ఒక వ్యాసంలో విస్పష్టంగా పేర్కొన్నారు. 6జీ టెక్నాలజీతో టాక్టయిల్ ఇంటర్నెట్, హోలోగ్రాఫిక్ కమ్యూ నికేషన్ వంటివి సాధ్యమవుతాయి. ఆగ్మెంటెడ్, వర్చువల్, మిక్స్‌డ్ రియాటీలకూ ఈ టెక్నాలజీ సాయం అందిస్తుంది. అదే సమయంలో ఆర్థిక వ్యవస్థలను సమూలంగా మార్చగలిగేంత శక్తి కూడా ఈ టెక్నాలజీలకు ఉంది. ఇవన్నీ సాధ్యం కావాలంటే కొత్త కొత్త నెట్‌వర్క్ టెక్నాలజీలు, పరికరాలు, ప్రమాణాలు అవసరమవుతాయి. ఇప్పటికే అందుబాటులో ఉన్న 5జీ టెక్నాలజీ పూర్తి సామర్థ్యాన్నే మనం అర్థం చేసుకోలేని పరిస్థితిలో ఉండగా, తరువాతి తరం టెక్నాలజీ అభివృద్ధికి రంగం సిద్ధమవుతోందన్న మాట! భారత్ ఇటీవలే విడుదల చేసిన 6జీ దార్శనిక పత్రంలో భారత్ ప్రపంచంలోనే రెండో అతిపెద్ద టెలికామ్ మార్కెట్ అని పేర్కొన్నారు. పూర్తిస్థాయి టెక్నాలజీ సృష్టికర్తగా, తయారీదారుగా ఎదగాలని కూడా సంకల్పం చెప్పుకొంది. కాబట్టి 6జీ టెక్నాలజీ తీరుతెన్నులను నిర్ణ యించే ప్రక్రియలో భారత్ కూడా భాగస్వామి కావాలి.అంతరిక్ష రంగంలో ప్రపంచం మొత్తమ్మీద అగ్రస్థానంలోకి చేరేందుకు ఏం చేయాలో ఆలోచించమని ప్రభుత్వం గతేడాదే ఒక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది. మార్చి 22న ప్రధాని నరేంద్ర మోదీ విడుదల చేసిన డాక్యుమెంట్? పారిశ్రామిక వర్గాలు, విద్యాసంస్థలు, సర్వీస్ ప్రొవై డర్లు ఏఏ అంశాలపై పరిశోధనలకు ప్రాధాన్యమివ్వాలో గుర్తించమని చెబుతోంది. ఇది రెండు దశల్లో జరిగేందుకు అవకాశముంది. తొలిదశ (2023 ?25)లో ప్రాథమికమైన పరిశోధన, మేధోహక్కుల అభివృద్ధి జరిగితే, రెండో దశ (2025?30) వాణిజ్యీకరణ. చౌకైన, సర్వవ్యాప్తమైన, సుస్థిర టెక్నా లజీల అభివృద్ధి. ఇది చాలా కష్టసాధ్యమైన పని. ఎందుకంటే ప్రస్తుతం ఉపయోగిస్తున్న 5జీ టెక్నాలజీలకు ఈ లక్షణాలేవీ లేవు. 6జీ ద్వారా టెక్నాలజీ పరంగా భారీ పురోగమనం జరగా లన్న లక్ష్యాన్ని భారత్ నిర్దేశించుకుంది. అంతేకాదు, అవన్నీ చౌకగా చేయాలి. అన్నిచోట్ల అందుబాటులో ఉండేలా చూడాలి. (కానీ ఈరోజుకూ దేశంలో సుమారు 35,000 గ్రామాల్లో కనీసం 2జీ ఇంట ర్నెట్ కనెక్షన్ కూడా లేకపోవడం గమనార్హం). సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు సరేసరి. వీటికి తోడు కేవలం భారత్‌కు మాత్రమే కాకుండా... 6జీ టెక్నాలజీలన్నీ ప్రపంచం మొత్తానికి అందే ఏర్పాట్లూ చేయాల్సి ఉంటుంది. అందుకే ఈ దార్శనిక పత్రం పెద్ద ఆశయాలతో కూడి ఉన్నదని చెప్పక తప్పడం లేదు. 6జీ టెక్నాలజీపై పట్టు సాధించడం ద్వారా పెత్తనం చలాయించవచ్చునన్న అంచనాలతో ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా బోలెడన్ని కార్యక్రమాలు చకచకా నడుస్తున్నాయి. పరిశ్రమ వర్గాలతో కూడిన 'నెక్స్‌ట్?జీ అలయన్స్ ఆఫ్ నార్త్ అమెరికా' సుమారు 50 టెక్నాలజీల అభివృద్ధి అవసరాన్ని గుర్తించింది. రేడియో టెక్నాలజీలు, నెట్‌వర్క్ ఆర్కిటెక్చర్, సెక్యూరిటీ, ప్రైవసీ వంటి అంశాలు ఇందులో ఉన్నాయి. మరోవైపు దక్షిణ కొరియా 2021లోనే యూనివర్సిటీల్లో 6జీ టెక్నా లజీపై పరిశోధనలు చేసేందుకు మూడు కేంద్రాలను ఏర్పాటు చేసింది. చిన్న, మధ్యతరహా పరిశ్రమలు పరస్పర సహకారంతో పరిశోధనలు చేసేలా ప్రోత్సహిస్తోంది. యూరోపియన్ దేశాలు కూడా తెలివైన నెట్‌వర్క్‌ల ఏర్పాటు, మేనేజ్‌మెంట్‌లను దృష్టిలో ఉంచుకుని ప్రయత్నాలు చేస్తున్నాయి. చైనా, జపాన్ లలోనూ 6జీ టెక్నాలజీకి సంబంధించి వేర్వేరు అంశాలపై పరిశోధనలకు ప్రత్యేక ఏర్పాట్లు జరిగాయి.భారతదేశపు 6జీ విజన్ డాక్యుమెంట్ ముఖ్యంగా అంతర్జాతీయ స్థాయిలో పరిశోధనలు జరుగుతున్న రంగాలు, భారతీయ దృక్కోణంలో పరిశోధనలు చేపట్టాల్సిన అంశాలపై దృష్టి పెట్టింది. ఈ డాక్యుమెంట్‌లో పేర్కొన్న అంశాలు, వ్యూహాలు, కార్యక్రమాల రూపం సంతరించుకోవాలంటే 'ఆర్ అండ్ డీ'కి దీర్ఘకాలం పెట్టుబడులు అవసరమవుతాయి.నెక్స్‌ట్?జీ అలయన్స్‌లో ప్రఖ్యాత టెలికామ్ కంపెనీలు ఏటీ అండ్ టీ, బెల్, ఇంటెల్, శాంసంగ్, ఆపిల్, డెల్, సిస్కో, ఎరిక్‌సన్ , గూగుల్, హెవ్లెట్ ప్యాకర్డ్, ఎల్‌జీ, మైక్రోసాఫ్ట్, నోకియా తదితర కంపెనీలు వ్యవస్థాపక సభ్యులుగా ఉన్నాయి. కొరియా, జపాన్ , యూరప్‌లలో 6జీ సంబంధిత కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది, చురుకుగా పాల్గొంటున్నది ఈ భారీ కంపెనీలే. అక్కడి ప్రభుత్వాలు కూడా సానుకూలంగా వాటికి మద్దతు పలుకు తున్నాయి. మన దేశంలో పరిస్థితి పూర్తిగా భిన్నం. మొత్తం ప్రభుత్వం ఆధ్వ ర్యంలో నడుస్తోంది. టెలికామ్ రంగంలోని తయారీదారులు, సేవలందించేవారు పాల్గొంటారని ఆశించవచ్చు కానీ... నేతృత్వం మాత్రం ప్రభుత్వం వద్ద ఉండే అవకాశాలే ఎక్కువ. పరిశోధనల విషయానికి వస్తే ఐఐటీల్లాంటి విద్యాసంస్థలు ఇప్పటికే కొన్ని కొత్త, వినూత్న టెక్నాలజీలపై పనిచేస్తున్నాయి.వాటికి మరింత ప్రోత్సాహం అందించాలి. 6జీ వాణిజ్యీకరణ విషయానికి వస్తే పరిశ్రమ వర్గాలు, విద్యాసంస్థల భాగస్వామ్యం తప్పనిసరి. 6జీ టెక్నాలజీలో భాగమైన సైబర్ ఫిజికల్ సిస్టమ్స్‌పై డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఐదేళ్ల క్రితమే ఒక కార్యక్రమాన్ని మొదలుపెట్టినా ఇప్పటివరకూ సాధించింది కొంతే. విజన్ డాక్యుమెంట్‌లో నిధుల అంశంపై అంత స్పష్టత లేదు. భారీ మొత్తంతో ఒక నిధిని ఏర్పాటు చేస్తామని మాత్రమే ఈ డాక్యుమెంట్ చెబుతోంది. ఈ నిధి పదేళ్ల కాలానికి దాదాపుగా రూ.10,000 కోట్ల వరకూ ఉండవచ్చునని అంటోంది. ఈ నిధి ప్రభుత్వానిదా, కాదా? అన్నదాంట్లోనూ అస్పష్టతే. టెలికామ్ రంగంలో భారతదేశం దేశీయంగా తయారు చేసిన గొప్ప టెక్నాలజీ ఏదైనా ఉందీ అంటే అది 1980ల నాటి డిజిటల్ రూరల్ స్విచ్! గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ టెలిఫోన్ ఎక్స్ఛేంజీ ఏర్పాటు చేసేందుకు కేంద్రం అప్పట్లో 'ద సెంటర్ ఫర్ ద డెవలప్‌మెంట్ ఆఫ్ టెలిమాటిక్స్ (సీ?డాట్)ను ఏర్పాటు చేసింది. మూడేళ్ల సమయం రూ.36 కోట్ల నిధులు కేటాయించింది. ప్రాజెక్టు విజయవంతమైంది. ఈ టెక్నాలజీని ప్రైవేట్ సంస్థలకు అందించారు. తరువాతి కాలంలో చాలా అభివృద్ధి చెందుతున్న దేశాల్లోనూ వినియోగించారు. 6జీ విషయంలోనూ ఇదే తరహా పద్ధతిని అనుసరించడం మేలు. ఈ అత్యవసరమైన చర్యలన్నీ తీసుకోకపోతే 6జీ డాక్యుమెంట్ కేవలం కాగితాలకే పరిమితమవుతుంది!

# ఈజీ మనీ కోసం... నయా దందా

**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు**

లింగనిర్ధారణ స్కానింగ్ యంత్రాలను విక్రయిస్తున్న ఇద్దరిని అరెస్ట్ చేశారు వరంగల్ నగర పోలీసులు. ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా... దందా నడుపుతున్నట్లు గుర్తించారు. కాకతీయ యూనివర్శిటీ, దామెర పోలీసుల జాయింట్ ఆపరేషన్ లో.... నిందితుల వద్ద నుంచి సూమారు 25 లక్షల విలువ చేసే 6 పోర్టబుల్, 12 ఫిక్సిడ్ స్కానింగ్ యంత్రాలను స్వాధీనం చేసుకున్నారు. మల్లివుడి అశోక్ కుమార్ (34), తాతపూడి కిరణ్ కుమార్(29) ను నిందితులుగా గుర్తించారు. ఈ ఇద్దరు అరెస్ట్ కు సంబంధించిన వివరాలను వరంగల్ పోలీస్ కమిషనర్ (సీపీ) రంగనాథ్ వివరాలు వెల్లడించారు. లింగ నిర్ధారణకు పాల్పడుతూ ఈ మధ్యే అరెస్ట్ అయిన ప్రధాన నిందితుడు వేముల ప్రవీణ్ ఇచ్చిన సమాచారం మేరకు వీరిద్దరిని అరెస్ట్ చేసినట్లు పేర్కొన్నారు.ఈజీ మనీ కోసం అలవాటుపడి ఈ తరహా దందాకు తెరలేపినట్లు సీపీ రంగనాథ్ వెల్లడించారు. విజయవాడకు చెందిన మల్లివుడి అశోక్ కుమార్, నెల్లురుకు చెందిన తాతపూడి కిరణ్ కుమార్ ఈ మార్గం ఎంచుకున్నారని చెప్పారు. " గత నెలలో అక్రమంగా లింగనిర్ధారణకు పాల్పడుతూ అరెస్టు అయిన ప్రధాన నిందితుడు వేముల ప్రవీణ్ సమాచారం మేరకు.. వీరిద్దరి



వ్యవహారం బయటికి వచ్చింది. అశోక్ కుమార్ విజయవాడలో 2012 సంవత్సరం నుంచి ఎమిలిటీ కన్సల్టెన్సీ సర్వీస్ ఇంజినీర్ ఈసీజీ, అల్ట్రా సౌండ్ స్కానింగ్ యంత్రాలను మరమ్మతులు చేసేవాడు. ఈ క్రమంలో పలు ప్రాంతాల్లోని హాస్పిటల్స్‌కు చెందిన స్కానర్లు మరమ్మతులు చేయడం ద్వారా సంబంధిత డాక్టర్లతో పరిచయాలు ఏర్పడ్డాయి. అనంతరం ఆ హాస్పిటల్స్ నుంచి పాత స్కానర్లను కోనుగోలు చేయడంతో పాటు చైన్నెలో కూడా పాత స్కానింగ్ యంత్రాలను తక్కువ ధరకు కోనుగోలు చేసి వాటికి మరమ్మతులు చేసి ఎక్కువ ధరకు, అర్హతలేని వ్యక్తులకు విక్రయించేవాడు. ఈ క్రమంలో వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో స్కానింగ్ యంత్రాల మరమ్మతు చేసే క్రమంలో వేముల ప్రవీణ్‌తో పరిచయమై ఆయనకు అక్రమంగా ఒక స్కానింగ్ యంత్రాన్ని విక్రయించాడు. ఈ క్రమంలో ప్రస్తుతం నిందితుడి నుంచి విక్రయించడానికి సిద్ధంగా ఉన్న మరో 4 పోర్టబుల్, 11 ఫిక్స్‌డ్ స్కానింగ్ యంత్రాలను కేయూసీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.గత నెలలో అక్రమంగా లింగనిర్ధారణకు పాల్పడుతూ అరెస్ట్ అయిన డాక్టర్ సబిత సమాచారం మేరకు ఆమెకు అక్రమంగా స్కానింగ్ యంత్రాన్ని అమ్మిన మరో నిందితుడు తాతపూడి కిరణ్ కుమార్‌ను అరెస్టు చేసినట్లు సీపీ రంగనాథ్ వివరించారు. 2018లో డేవిస్ మెడికల్ ఎక్యూప్‌మెంట్ కంపెనీ సెట్స్ మెన్‌గా పనిచేస్తూనే స్కానింగ్ యంత్రాల మరమ్మతులు చేయడం నేర్చుకున్నాడు కిరణ్ కుమార్. 2021లో కావలి ప్రాంతంలో శ్రీపవిత్ర టెక్నాలజీశ్రీ పేరుతో స్కానింగ్ సర్వీసు సెంటర్ ఏర్పాటు చేసి వివిధ హాస్పిటల్స్ లోని స్కానింగ్ యంత్రాలను మరమ్మతులు చేసేవాడు. హనుమకొండకు వచ్చిపోయే క్రమంలో డాక్టర్ సబితతో పరిచయం ఏర్పడి ఆమెకు అనుమతులు లేకుండా రూ. లక్షకు స్కానింగ్ యంత్రాన్ని విక్రయించినట్లు నిందితుడు అంగీకరించాడు. ఇతని నుంచి మరో రెండు పోర్టబుల్ , ఒక ఫిక్స్‌డ్ స్కానింగ్ యంత్రాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు సీపీ పేర్కొన్నారు.

# రెండు మూడు రోజుల్లో ఎండల నుంచి ప్రజలకు ఉపశమనం

**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు**



రెండు మూడు రోజుల్లో ఎండల నుంచి ప్రజలకు ఉపశమనం లభించనుంది. రాష్ట్రంలోకి వచ్చే రెండ్రోజుల్లో (మంగళ లేదా బుధవారాల్లో) నైరుతి రుతుపవనాలు ప్రవేశించే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రుతుపవనాల ప్రవేశం తర్వాతే రాష్ట్రమంతా విస్తరించేందుకు ఎన్ని రోజులు పడుతుందో చెప్పగలమని స్పష్టం చేసింది. ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ప్రాం తాలు, కర్నాటకలోని మరికొన్ని ప్రాంతాలు, పుదుచ్చేరి, తమిళనాడులోని కొన్ని ప్రాంతాలకు నైరుతి రుతుపవనాలు విస్తరించాయని వివరించారు. అయితే సోమవారం కొన్ని ప్రాంతాల్లో మోస్తరు వానలు పడటంతో కొంత వాతావరణం చల్లబడింది. పెద్దపల్లి జిల్లా ఈసాలతక్కెళ్లపల్లిలో అత్యధికంగా 44.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. కరీంనగర్ జిల్లా తనుగులలో 44.3, ఆదిలాబాద్ జిల్లా అర్లిలో 44.2, పెద్దపల్లి జిల్లా పాలితంలో 44.1, అదే జిల్లా ముత్తారం, ఆసిఫాబాద్ జిల్లా జంబుగలో 43.8, పెద్దపల్లి జిల్లా కునారం, ఆసిఫాబాద్ జిల్లా కుంచవెల్లిలో 43.5 డిగ్రీలు నమోదైనట్లు వాతావరణ కేంద్రం వెల్లడించింది. వడదెబ్బతో కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలోని గొడిశాలకు చెందిన చిట్యాల రాజకొమురయ్య (81) మృతి చెందాడు. ఇక కాసిపేట, మందమర్రి, గుండాల, దండేపల్లి, ఆత్మకూరు, మూటకొండూరు, గండీడ్ మండలాల్లో గాలివాన బీభత్సం సృష్టించింది. చెట్లు, స్తంభాలు కూలిపోయాయి. దండేపల్లి మండలం వెల్గనూరుకు చెందిన కడుతల గురువయ్య (73), గండీడ్ మండలం పెద్దవార్వల్‌కు చెందిన కటికె బాలరాజు (50), అతడి 30 మేకలు పిడుగుపాటుకు మృతి చెందాయి.

# జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ అంత్యక్రియలలో పాల్గోన్న మంత్రి కేటీఆర్



**ములుగు- ప్రభాత సూర్యుడు**

ములుగు జిల్లా పరిషత్ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ ఆదివారం అకాల మరణం చెందగా ఆయన స్వగ్రామం ములుగు మండలం మల్లంపల్లిలో నిర్వహించే అంత్యక్రియలలో పాల్గొని అతని కుటుంబాని కి అండగా ఉంటారని మంత్రి కేటీఆర్ భరోసా ఇచ్చారు. జగదీశ్ భార్య పిల్లలకి పార్టీ ఎపుడు అండగా ఉంటారని మంత్రి కేటీఆర్ తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ నుండి కెసిఆర్ ఆదేశాల మేరకే ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాటాలు ఉద్యమ నాయకుడు జగదీశ్. జగదీశ్ ఉద్యమలో రాజకీయాల్లో పేరు సంపాదించుకున్నడు తప్ప ఆస్తులు సంపాదించుకోలేదని అయన అన్నారు.




# తన కొడుకు చావుకు అప్సర, ఆమె తల్లి కారణం

(మొదటిపేజీ తరువాయి)

అయిన కొద్ది రోజులకే లగ్జరీగా బతకాలంటూ టూర్లకు తీసుకెళ్లాలంటూ అప్సర, ఆమె తల్లి అరుణ వేధింపులకు గురి చేశారని ఆడియోలో ధనలక్ష్మి వెల్లడించారు. తన కుమారుడితో రోజు గొడవలు పడే వారిని ఒకరోజు తన కుమారుడిపై పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టడంతో తట్టుకోలేకపోయాడని వివరించారు. కార్తీక్ రాజాను అరెస్టు చేసి జైల్లో పెట్టారని వెల్లడించింది. జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత మానసికంగా కృంగిపోయాడని తెలిపారు. ఆ అవమానాన్ని భరించలేక ఆత్మహత్య చేసుకున్నాడని వెల్లడించారు.తన కుమారుడి చావుకు అప్సర, ఆమె తల్లి అరుణానే కారణమని ధనలక్ష్మి తెలిపారు. అప్పటి నుంచి అప్సర, అరుణ ఇద్దరూ కనిపించలేదని పేర్కొన్నారు. అప్సర హత్యకు గురైందని మీడియాలో వార్తను చూసి తెలుసుకున్నానని తెలిపారు. అప్సర, ఆమె తల్లి అరుణ హైదరాబాద్‌లో ఉన్నట్లు కూడా తమకు తెలియదన్నారు. అప్సరకు సినిమాల్లో నటించాలని కోరిక ఉండేదన్నారు. అందుకోసమే అప్సరను తీసుకొని హైదరాబాద్ వెళ్లి ఉంటుందని భావిస్తున్నానని ధనలక్ష్మి తెలిపారు.

# 15న ఖమ్మానికి అమిత్ షా

(మొదటిపేజీ తరువాయి)

అవుతోంది. ఈ నెలలో నిర్వహించే సభల్లో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పాల్గొననున్నారు. జూన్ 15న ఖమ్మంలో జరిగే బహిరంగ సభలో అమిత్ షా ప్రసంగించనున్నారు.విశాఖలో పర్యటించిన అమిత్ షా త్వరలో తెలంగాణ టూర్‌కు రానున్నారు. ఈమేరకు ఆయన షెడ్యూల్ విడుదల చేసింది బీజేపీ. ఈనెల 15వ తేదీన భద్రాచలంలో రాములవారి దర్శనంతో షా పర్యటనకు శ్రీకారం చుట్టనున్నారు. దీని కోసం ముందుగా ఈనెల 15న ఉదయం 11గంటలకు ప్రత్యేక విమానంలో శంషాబాద్ విమానాశ్రయానికి కేంద్ర మంత్రి అమిత్ షా చేరుకుంటారు. ఉదయం 11.15 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 వరకు అల్పాహారానికి కేటాయించారు. ఈ సమయంలో ముఖ్య నేతలతో సమావేశం కానున్నారు. మధ్యాహ్నం 1.10 గంటలకు శంషాబాద్ విమానాశ్రయం నుంచి భద్రాచలానికి బయల్దేరతారు.భద్రచలంకు చేరుకున్న తర్వాత మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 3.20 మధ్యలో రాములవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. తర్వాత ఎస్ఆర్‌బీజీఎన్ఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో బీజేపీ బహిరంగ సభలో ఆయన పాల్గొననున్నారు. బహిరంగ సభ ముగిసిన అనంతరం సాయంత్రం 6 గంటలకు తిరిగి శంషాబాద్‌కు బయలుదేరుతారు. రాత్రి 7 గంటలకు పలువురు నేతలతో విడి విడిగా సమావేశం నిర్వహిస్తారు. రాత్రి 9.30 గంటలకు శంషాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో అమిత్‌షా ఢిల్లీకి వెళ్తారు. అయితే, తెలంగాణలో జరుగుతున్న కొన్ని కీలక పరిణామాల నేపథ్యంలో కేంద్ర మంత్రి అమిత్ షాకు అధిక ప్రదాన్యత ఏర్పడింది.

# ఘనంగా రేణుక ఎల్లమ్మ విగ్రహా ప్రతిష్టాపన మహోత్సవం



**కోరుట్ల - ప్రభాత సూర్యుడు**

మండలంలోని పైడిమడుగు గ్రామంలో సోమవారం నుండి వారం పాటు నిర్వహించే శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహా ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం ప్రారంభమైంది, ఉదయం మంగళ వాయిద్య గంగా సేకరణ చాలా ప్రవేశం అలాగే ప్రజారోహణం విగ్రహా ఊరికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి గౌరీ పూజ, పుణ్యా వచనం, రక్షబంధనం ,అఖండ దీపారాధన ,పంచచార్య పంచ పాలిక ,నవగ్రహ ,మాతృక, సర్వతోభద్రమండల చతుసస్తియోగిని మండల ఆరాధన ప్రధాన కలశ స్థాపన అగ్ని ప్రతిష్ట విగ్రహా అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం సమయంలో మంట ఆరాధనలు, గణపతి హోమం దుర్గాసూక్త మన్యశుక్త

## ఉచిత మెగా క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం ఏర్పాటు

అబ్దుల్లాపూర్ మెట్ – ప్రభాత సూర్యుడు




యూనికార్పస్ వర్ల్డ్ అండ్ డీడ్ హాస్పిటల్, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ సహకారంతో ఉచిత మెగా క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం నిర్వహిస్తున్నట్లు హాస్పిటల్ మెడికల్ సూపరిటెండెంట్ డాక్టర్ జ్యోత్స్న ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 18, 25 తేదీలో నిర్వహించే ఈ ఉచిత క్యాన్సర్ శిబిరంలో రక్త చక్కెర, బీపీ, నోటి పరీక్షలు, పాప్ స్మెర్, మామోగ్రామ్, ఛాతీ ఎక్స్–రే, క్లినికల్ ఎగ్జామినేషన్ పరీక్షలు నిర్వహిస్తారు. ముందస్తుగా క్యాన్సర్ లక్షణాలు గుర్తించ డానికి పరీక్షలు చేస్తారు. నివారణ కంటే నిరోదించడం ఉత్తమం అని గర్భాశయ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్, నోటి క్యాన్సర్ మొదలగు క్యాన్సర్ లను ముందుగా గుర్తించడం వల్ల మెరుగైన ఫలితాలు ఉంటాయని, తద్వారా జీవితకాలన్ని పెంచవచ్చు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ జ్యోత్స్న తెలిపారు.

## బైక్ ను తప్పించబోయి చెట్టును ఢీకొన్న ఫార్చ్యూనర్



మానకొండూరు – ప్రభాత సూర్యుడు: రాష్ట్ర శాసన మండలి విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డికి పెను ప్రమాదం తప్పింది. సోమవారం ఉదయం రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నిర్వహిస్తున్న 2కె రన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు కౌశిక్ రెడ్డి హుజురాబాద్ కు వెల్తున్నారు. శంకరపట్నం మండలం తాడికల్ సమీపంలో రోడ్డు ప్రమాం చోటు చేసుకుంది. కౌశిక్ రెడ్డి ప్రయాణిస్తున్న వాహనానికి సమీపంలోకి బైక్ వాలా రావడంతో డ్రైవర్ ప్రమాదాన్ని నిలువరించేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో అదుపు తప్పిన ఫార్చ్యూనర్ రోడ్డు పక్కనే ఉన్న చెట్టును ఢీ కొట్టింది. వాహనంలో బెలూన్లు ఓపెన్ కావడంతో ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డితో పాటు అందులో ప్రయాణిస్తున్న వారికి భారీ ప్రమాదం తప్పినట్టయింది. అక్కడి నుండి ఎమ్మెల్సీ మరో కారులో హుజురాబాద్ కు బయలు దేరగా, స్వల్ప గాయాలైన బైక్ మీద వెల్తున్న రైతును 108లో హుజురాబాద్ ఆసుపత్రికి తరలించారు.

## తెలంగాణ రన్ కు విశేష స్పందన

హైదరాబాద్ – ప్రభాత సూర్యుడు: తెలంగాణా రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని నిర్వహించిన తెలంగాణా రన్ కు ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రులు తలసాని శ్రీనివాస యాదవ్, మహమూద్ అలీ, శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, నగర మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి, ఎమ్మెల్యే దానం నాగేందర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ అంజనీ కుమార్ లు హాజరయ్యారు. ప్రముఖ క్రీడాకారులు నిఖత్ జరీన్, ఈషా సింగ్, ప్రముఖ సింగర్ మంగ్లీ, సినీ నటి శ్రీ లీల లు హాజరయ్యారు. మంగ్లీ, రామ్ లు తమ పాటలతో రన్నర్లకు హుషారు కల్పించారు.

## అలిశెట్టి ప్రభాకర్ కు నివాళులు



జగిత్యాల– ప్రభాత సూర్యుడు: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సాహిత్య దినోత్సవం సందర్భంగా జగిత్యాల పట్టణంలో అంగడి బజార్లో ప్రముఖ సాహితీవేత్త అక్షర సూర్యుడు స్వర్గీయ అలిశెట్టి ప్రభాకర్ విగ్రహానికి మంత్రి కొప్పుల ఈశ్వర్ పూలమాలవేసి నివాళులర్పిం చారు. ఈ కార్యక్రమానికి జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్, జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్, లైబ్రరీ ఛైర్మెన్ డా.చంద్ర శేకర్ గౌడ్, డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ ఛైర్మెన్ గోలి శ్రీనివాస్, ,పట్టణ ముఖ్య నాయకులు, కౌన్సిలర్ లు, పద్మశాలి సంఘం నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

## పది రోజుల క్రితం వృద్దుడు అదృశ్యం



జగిత్యాల– ప్రభాత సూర్యుడు :ఎండు మిరపకాయలు కొనుగోలు చేసి తీసుకువస్థానని వెళ్లిన వృద్ధుడు పది రోజులు గడిచిన తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు పిర్యాదు చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం నంచర్ల గ్రామానికి చెందిన ఎడ్ల అంకిరెడ్డి (80)అనే వృద్ధుడు ఈనెల 3 న ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటికి రాగా గ్రామస్థులు ఎక్కడికి వెళ్తున్నారని వృద్ధుడిని అడుగగా ఎండు మిరపకాయలు తీసుకురావడానికి వెళ్తున్నానని చెప్పి నేటికీ ఇంటికీ రాకపోవడంతో ఆందోళన చెందుతున్నామని తెలిపారు. అంకిరెడ్డి కోసం బంధువులు, చుట్టూ పక్కల గ్రామాలు, జగిత్యాల పట్టణంలో కుటుంబ సభ్యులు వెతికిన ఆచూకీ లభ్యం కాకపోవడంతో వారం క్రితం పెగడపల్లి పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశామన్నారు. జగిత్యాల నుండి ధర్మపురి రూట్, పెగడపల్లి నుండి మల్యాల, గొల్లపల్లి మీదుగా జగిత్యాల వరకు, కరీంనగర్,తదితర బంధువుల ఇళ్లల్లో అంకిరెడ్డి కోసం వెతికామని తెలిపారు. వృద్ధుడి మానసికపరిస్థితి బాగాలేదని కుటుంబ సభ్యులు తెలిపారు.ఆయన ఆచూకీ ఎవరికైనాతెలిసిన 94417 85156, 78933 95553 అనే నంబర్లకు తెలియజేయాలనీ కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

## ప్రభుత్వ వైద్యశాలకు అధునాతన రక్త పరీక్షల యంత్రం మంజూరు ...

- ఒక రక్తం చుక్కతో 70 రకాల పరీక్షలు
- 70 మంది కి ఒకే గంటలోనేపరీక్షలు చేయవచ్చు



నందికొట్కూర్ – ప్రభాత సూర్యుడు

నందికొట్కూరు నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు వివిధ వ్యాధుల చికిత్స కొరకు వచ్చే రోగులకు రోగ నిరోధక పరీక్షలు చేసేందుకు అధునాతన యంత్రాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వైద్యశాఖ ఆధ్వర్యంలో మంజూరు చేసినట్లు స్థానిక డాక్టర్ రాయుడు తెలిపారు. ఈ యంత్ర పని విధానంపై సీనియర్ ల్యాబ్ టెక్నీషియన్ ఎన్ సత్యనారాయణ వివరిస్తూ అధునాతన యంత్రంతో ఒక ఎం ఎల్ రక్తం శాంపిల్ తో 70 రకాల టెస్టులు 70 మందికి ఒకే గంటలోనే చెయ్యవచ్చని తెలిపారు. దాదాపుగా ప్రభుత్వం హెర్బ్ ఎక్సెల్ 640 అనే యంత్రాన్ని రూ ;18 లక్షల తో మంజూరు చేసిందన్నారు. వైద్య చికిత్సల కోసం ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే రోగులు రోగనిరోధక పరీక్షల కొరకు ప్రైవేటు ల్యాబ్ లను ఆశ్రయించకుండా ప్రభుత్వము ఈ యొక్క అధునాతన యంత్రాన్ని మంజూరు చేసిందన్నారు. యంత్రంతో బ్లడ్ షుగర్ , బ్లడ్ యూరియా , కొలెస్ట్రాల్, జాండిల్స్ ,క్రియాటిన్ కొవ్వు శాతం ఎంత ఉన్నది, సోడియం, పొటాషియం, కాల్షియం, సిఎస్ఎఫ్ కౌంట్, థైరాయిడ్ ,బ్లడ్ షుగర్ లాంటి 70 రకాల రక్త పరీక్షలు నిర్వహించి వెంటనే కంప్యూటర్ రిపోర్టులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రజలు ఈ సౌకర్యాలను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జూనియర్ ల్యాబ్ అసిస్టెంట్ కాటే పోగు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కాలుష్య తీవ్రత అధికంగా ఉన్న సిటీల జాబితాలో హైదరాబాదే టాప్



హైదరాబాద్ – ప్రభాత సూర్యుడు: హైదరాబాద్ రోజు రోజు కు కాలుష్యం పెరిగిపోతుంది. దక్షిణాది రాష్ట్రాల్లో కాలుష్య తీవ్రత అధికంగా ఉన్న సిటీల జాబితా లో హైదరాబాదే టాప్ ప్లేస్ లో ఉందని తేలింది. గ్రీన్ పీస్ ఇండియా అనే పర్యావరణ స్వచ్ఛంద సంస్థ చేసిన తాజా అధ్యయనం లో ఈ విషయం బయట పడింది. దానికి సంబంధించిన రిపోర్టు ను ఆ సంస్థ శనివారం విడుదల చేయగా... దక్షిణాదిన బెంగళూరు చెన్నై కొచ్చి సిటీల తో పోలిస్తే హైదరాబాద్ లో పీఎం (పార్టిక్యులేట్ మ్యాటర్) 2.5 పీఎం10 కాలుష్య కారకాల స్థాయిలు అధికంగా ఉన్నట్టు తేలింది.దేశం లోని11 సిటీల్లో కాలుష్య పరిస్థితి పై ఆ సంస్థ ఆధ్యాయనం చేసింది. ఈ ఏడాది మార్చిలో ఐక్యూ ఎయిర్ రిలీజ్ చేసిన వరల్డ్ ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ లోనూ హైదరాబాద్ లో పొల్యూషన్ తీవ్రంగా ఉన్నట్టు తేలింది. రెండు నివేదికల్లోనూ ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన ప్రమాణాల కన్నా కాలుష్య కారకాలు ఎక్కువ గానే ఉంటున్నాయని తేలింది.సిటీ లో ఏడాది పొడవునా వాయు కాలుష్యం ఉంటున్నదని నివేదిక తేలింది. 300 రోజుల పాటు అత్యంత హాని కరమైన పీఎం 2.5 కాలుష్యకారకాలు అధికంగా విడుదలవుతున్నాయి. ఒక్క క్యూ బిక్ మీటర్ గాలి లో 40.91 మైక్రోగ్రాముల మేర పీఎం 2.5 కాలుష్య కారకాలుంటున్నాయి. ఇది ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించిన ప్రమాణాల కన్నా 8.2 రెట్లు అధికమని తేలింది.హైదరాబాద్ తో పోలిస్తే ఇతర ప్రధాన దక్షిణాది సిటీ లైన బెంగళూరు చెన్నై కొచ్చిల్లో పొల్యూషన్ తక్కువ గానే రికార్డవుతున్నట్టు రిపోర్ట్ లో వెల్లడైంది. పీఎం 2.5 స్థాయిలు బెంగళూరు లో 29.01 మైక్రోగ్రాము లు కొచ్చి లో 24.11 మైక్రోగ్రాములు చెన్నై లో 23. 81 మైక్రోగ్రాముల మేర ఉంటున్నది.ఇటు పీఎం 10 స్థాయిలు కూడా ఆయా సిటీల్లో 55.14 మైక్రోగ్రాములు 37.99 మైక్రోగ్రాములు 45.9 మైక్రోగ్రాముల మేర గాలి లో ఉంటున్నట్టు తేలింది. డబ్ల్యూహెచ్వో నిర్దేశించిన ప్రమాణాల తో పోలిస్తే ఇవి ఎక్కువే అ యినా.. హైదరాబాద్తో పోలిస్తే ఈ దక్షిణాది సిటీల్లో పొల్యూషన్ తక్కువగానే ఉన్నట్టు రిపోర్ట్ లో తేలింది.

## అడవిలో 40 రోజుల జీవితం

- తొలిసారి నోరువిప్పిన ఆ నలుగురు పిల్లలు..
- వారి తొలి మాట వింటే కన్నీళ్లు ఆగవు

న్యూఢిల్లీ – ప్రభాత సూర్యుడు:

అమెజాన్ అడవిలో విమానం కూలిపోవడంతో తల్లిని కోల్పోయిన నలుగురు బాలలు 40 రోజులపాటు అష్టకష్టాలు అనుభవించారు. వీరిలో పెద్ద అమ్మాయి తన తోబుట్టువులు ముగ్గురిని చాలా చాకచక్యంగా వ్యవహరించి కాపాడింది. వీరిని కాపాడిన సహాయక బృందంతో వీరు మాట్లాడిన మొదటి మాటలు అందరికీ తీవ్ర ఆవేదనను కలిగిస్తాయి. “నాకు ఆకలే స్తోంది”, “మా అమ్మ చనిపోయింది” అని వారు దీనంగా చెప్పడంతో, వారిని కాపా డినవారు వారిని అనునయిస్తూ, “మేము మీ స్నేహితులం” అని చెప్పి సముదాయించారు.

అమెజాన్ ఏరియాలోని అరరక్యురా నుంచి 350 కిలోమీటర్ల దూరంలోని శాన్ జోస్ డెల్ గ్వావియారే పట్టణానికి మే 1న బయల్దేరిన సెస్నా 206 విమానం కొద్ది సేపటికే కుప్పకూలిపోయింది.దీనిలో పదమూడేళ్లు, తొమ్మిదేళ్లు, ఐదేళ్లు, ఒక ఏడాది వయసుగల నలుగురు పిల్లలతో ఓ తల్లి, పైలట్, మరొకరు ప్రయాణించారు. వీరిలో ఈ నలుగురు పిల్లలు మినహా మిగిలిన ముగ్గురూ ప్రాణాలు కోల్పోయారు. 40 రోజులపాటు విస్తృత గాలింపు తర్వాత నలుగురు పిల్లలను కాపాడిన రెస్క్యూ బృందంతోనూ, స్థానికులతోనూ ఓ టీవీ చానల్ మాట్లాడింది. ఈ నలుగురు పిల్లల్లో పెద్దమ్మాయి లెస్లీ వయసు 13 ఏళ్లు. ఆమె ఒక ఏడాది వయసుగల తన తమ్ముడిని చంకలో ఎత్తుకుని పరుగులు తీస్తూ తన వద్దకు వచ్చిందని సహాయక బృందంలోని సభ్యుడు నికోలాస్ ఒర్డోనెజ్ గోమ్స్ చెప్పారు. లెస్లీ మొట్టమొదటి మాటలు “నాకు ఆకలేస్తోంది” అని చెప్పారు. ఇద్దరు మగ పిల్లలో ఒకరు క్రింద పడుకుని ఉన్నాడని, తాము అక్కడికి వెళ్లటాన్ని గమనించి, లేచి కూర్చుని, “మా అమ్మ చనిపోయింది” అని చెప్పాడని తెలిపారు.

తాము వెంటనే వారిని సముదాయించామని, “మేం మీ స్నేహితులం, మమ్మల్ని మీ కుటుంబ సభ్యులు పంపించారు. మీ నాన్న, మీ అంకుల్ పంపించారు” అని చెప్పామన్నారు.

ఈ పిల్లల తండ్రి మాన్యుయెల్ మిల్లర్ రనోక్ విలేకర్లతో మాట్లాడుతూ, విమాన ప్రమాదంలో తన భార్య మగ్దలీనా ముకుటుయ్ తీవ్రంగా గాయపడిందని, ఆమె నాలుగు రోజుల వరకు సజీవంగానే ఉందని చెప్పారు. ఆ సమయంలో తమ పిల్లలు ఆమె వద్దనే ఉన్నారన్నారు. ఈ విషయాన్ని లెస్లీ తనకు చెప్పిందన్నారు. ఆమె చనిపోయే ముందు పిల్లలతో మాట్లాడుతూ, “మీరు ఇక్కడి నుంచి వెళ్లిపోండి. మీ నాన్న గారిని కలుసుకోండి. ఆయన నాలాగే మిమ్మల్ని ప్రేమగా చూసుకుంటారు” అని చెప్పిందని తెలిపారు. అడవిలోని చెట్ల వేర్లు, పండ్లు, మొక్కలను తింటూ ప్రాణాలను కాపాడుకున్నట్లు లెస్లీ చెప్పిందని తెలిపారు. ఈ నలుగురు పిల్లలకు కొలంబియా రాజధాని నగరం బొగోటాలోని సైనిక ఆసుపత్రిలో చికిత్స చేయిస్తున్నారు. వీరు ప్రస్తుతం కోలుకుంటున్నారు.

## గుండేటి రాజు కు కళా విశిష్ట పురస్కారం

జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష, ఎమ్మెల్యే సంజయ్ చేతుల మీదుగా పురస్కారం ప్రధానం



జగిత్యాల – ప్రభాత సూర్యుడు: జగిత్యాలకు చెందిన కళాకారుడు కళాశ్రీ ఆర్ట్స్ థియేటర్ అధినేత గుండేటి రాజు కు ప్రభుత్వం తరుపున పురస్కారం ఆందుకున్నారు.తెలంగాణ దశాబ్ది ఉత్సావాల సందర్భంగా నిర్వహించిన తెలంగాణ సాహిత్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జగిత్యాలకు చెందిన కళాశ్రీ సాహితీ వేదిక అదినేత గుండేటి రాజు ను కళా విశిష్ట పురస్కారంతో జిల్లా కలెక్టర్ షేక్ యాష్మిన్ భాషా,జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ లు సన్మానించారు.జిల్లా గ్రంధాలయం చైర్మన్ చంద్ర శేఖర్ గౌడ్, డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.గుండేటి రాజుకు పురస్కారం రావడం పట్ల జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, అలిశెట్టి రాజు, కందుకూరి నాగరాజు, బూశారపు శ్రీనివాస్ గౌడ్,సంకోజి వెంకట రమణ, దండే గోవర్ధన్, గాజుల నగేష్, అభి, మిష్టర్ తెలంగాణ షావేర్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ నాయకుల అరెస్ట్ అప్రజాస్వామికం..

- ఇంత నియంత పాలన ఎన్నడూ లేదు
- టీపీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్

హైదరాబాద్ – ప్రభాత సూర్యుడు: గద్వాలలో ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటన నేపథ్యంలో ఈ రోజు తెల్లవారుజాము నుంచే జిల్లాలోని కాంగ్రెస్ నాయకులను, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ ను హౌస్ అరెస్టులు చేయడం తెలంగాణ లోని నియంత పాలనకు పరాకాష్ట అని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ముఖ్యమంత్రి రాజులాగా ప్రవర్తిస్తున్నాడు.. రాజ్యాంగం ప్రకారం ప్రజలకు ఇచ్చిన కనీస హక్కులను కూడా కాలరాస్తున్నారు.. ప్రతిపక్ష పార్టీ నాయకులను అరెస్టులు చేసి ప్రజాస్వామ్య విధానాలను తుంగలో తొక్కుతున్నారు. ప్రజా సమస్యలపై ప్రతిపక్షాలు మాట్లాడకుండా చేస్తే తిరుగుబాటు తప్పదు. ఇప్పటికైనా కేసీఆర్ అరెస్టులు చేసిన అందరినీ వదిలేసి ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని అన్నారు.

Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Akshaya Printers, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, EDITOR CHERUKU UPENDAR, PUBLICATION at HAMSA PUBLICATIONS, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, E-mail: upendrabbk@gmail.com, RNI:TELTEL12215